క్లుప్తంగా

చెక్కు పంపిణీ



హోంగార్డ్ రఘువర్మ సతీమణి విజయమేరికి చెక్కును అందచేస్తున్న ఎస్పీ అశోక్‌కుమార్

కడప అర్బన్: జిల్లా పోలీస్ కార్యాలయంలో హోం గార్డు గా విధులు నిర్వర్తిస్తూ అనారోగ్యంతో మరణించిన ఎస్.రఘువర్మకు (హెచ్.జి 486) రూ.5.15 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించారు. హోంగార్డ్ రఘువర్మ సతీమణి కె.వి జయమేరి కి జిల్లా ఎస్పీ ఎక్స్ గ్రేషియా చెక్కును సోమవారం అందచేశారు. హోంగార్డుల సంక్షేమంలో భాగంగా ఈ మొత్తాన్ని అందచేశామని.. పోలీసు శాఖ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్.పి(ఏ.ఆర్) బి.రమణయ్య, ఆర్.ఐ శ్రీశైల రెడ్డి పాల్గొన్నారు.

ధర్నా, నిరసనలకు అనుమతి తప్పనిసరి

కడప అర్బన్: కడప నగరంలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులకు, కమ్యూనిస్టు పార్టీ నాయకులు, వివిధ సంఘాల నాయకులైనా ధర్నాలు, ర్యాలీలు, నిరసనలు తెలియజేయుటకు పోలీసుల నుంచి ముందస్తు అనుమతిని తప్పనిసరిగా తీసుకోవాలని కడప డీఎస్పీ వెంకటేశ్వర్లు సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. కనీసం వారం రోజుల ముందు కార్యక్రమం నిర్వహించే పరిధిలోని పోలీస్ స్టేషన్ ను సంప్రదించి తాము చేయబోయే కార్యక్రమం గురించి తెలుపుతూ, అక్కడ ఒక అప్లికేషన్ తీసుకొని, దాన్ని పూరించి ఆ అప్లికేషన్‌తో కడప డీఎస్పీ ఆఫీసును సంప్రదించాలన్నారు. అనుమతి మంజూరు చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఎవరైనా గానీ ముందస్తు అనుమతి లేకుండా ఎటువంటి ధర్నాలు లేదా ర్యాలీలు, నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తే, వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.


కరపత్రాల ఆవిష్కరణ



ఫ్యాషన్ టెక్నాలజీ కోర్స్ కరపత్రాలను ఆవిష్కరిస్తున్న మహమ్మద్ ఇమ్రాన్

కడప రూరల్: కడప నగరంలో సోమవారం మను యూనివర్సిటీ ఆధ్వర్యంలో ఇంటీరియర్ డిజైన్, ఫ్యాషన్ టెక్నాలజీని ప్రారంభించారు. ఈ సందర్భంగా కోర్స్‌కు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం ఆ కాలేజీ డైరెక్టర్ మహమ్మద్ ఇమ్రాన్ మాట్లాడుతూ బీఎస్సీ నాలుగేళ్లు, డిప్లొమా రెండేళ్లు, ఒక ఏడాది కోర్స్ ఉన్నాయని అన్నారు. ఇలాంటి కాలేజీలు పెద్ద పెద్ద నగరాల్లో మాత్రమే ఉండేవన్నారు. ఈ ప్రాంత విద్యార్థుల అభ్యున్నతి కోసం మొదటి సారిగా కడపలో ఈ కోర్సులను అందుబాటులోకి తెచ్చామని అన్నారు. ఇంటీరియర్ డిజైన్, ఫ్యాషన్ టెక్నాలజీ రంగంలో మంచి భవిష్యత్తు ఉందని అన్నారు. ఈ అవకాశంను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఏఓ డాక్టర్ శివానాయక్, పీఆర్ఓ జగన్‌రాథోడ్, జాహ్నవి తదితరులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి కృషి చేయాలి



డీఐఈఓ వెంకటేశ్వర్లును సన్మానిస్తున్న ప్రభుత్వ బాలుర కళాశాల అధ్యాపకులు


కడప ఎడ్యుకేషన్: ప్రభుత్వ కళాశాలల్లో పని చేస్తున్న అధ్యాపకులందరూ పిల్లల విద్యాభివృద్ధికి కృషి చేయాలని డిస్ట్రిక్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ (డీఐఈఓ) వెంకటేశ్వర్లు సూచించారు. ఇటీవల నూతనంగా డీఐఈఓగా బాధ్యతలు చేపట్టిన వెంకటేశ్వర్లును సోమవారం ప్రభుత్వ జూనియర్ కాలేజ్ లెక్చరర్స్ అసోసియేషన్ మాజీ జిల్లా సెక్రటరీ చెప్పలి రాజారావు, ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల అధ్యాపకులు కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డీఐఈఓ మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలల్లో అడ్మిషన్ల పెంపునకు అధ్యాపకులందరు కృషి చేయాలని సూచించారు. అలాగే పిల్లలకు అందించే మధ్యాహ్న భోజనం నాణ్యత పరిశీలించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల అధ్యాపకులు శ్రీరాములరెడ్డి, యోగీశ్వరరెడ్డి, చంద్రమౌళి, సుధాకర్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు ప్రభుత్వ పథకాలను అందించాలి

కడప వైఎస్ఆర్ సర్కిల్: జిల్లాలో పని చేస్తున్న స్వచ్ఛ భారత్ కార్మికులకు ప్రభుత్వ పథకాలను అందిచాలని డీసీసీ అధ్యక్షురాలు విజయజ్యోతి పేర్కొన్నారు. సోమవారం నగరంలోని ఇందిరాభవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ స్వచ్ఛ భారత్‌లో పని చేస్తున్న శ్రామికుల కృషిని గుర్తించి, వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిని అందించాలని కోరారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఈ శ్రామికుల సేవలను గుర్తించి, సూపర్ సిక్స్ పథకాలు అందించాలని డిమాండ్ చేశారు.

వైఎస్సార్‌సీపీ

అనుబంధ విభాగ కమిటీల నియామకం



కడప కార్పొరేషన్: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు కడప నియోజకవర్గ అనుబంధ విభాగ కమిటీలను నియమిస్తూ ఆ పార్టీ కేంద్ర కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది.

కడప నగర పార్టీ కమిటీ..

వైఎస్సార్ సీపీ కడప నగర పార్టీ కమిటీ అధ్యక్షులుగా ఎస్‌బీ అంజద్‌బాష, ఉపాధ్యక్షులుగా ఓ.బాలకొండయ్య, ఎస్.అమరేశ్వరరెడ్డి, ప్రధాన కార్యదర్శులుగా టి.సంపత్‌కుమార్, కె.హరికృష్ణ, బీఆర్ వరకుమార్, ఎస్.మహమ్మద్ ఆజం, కార్యదర్శులుగా ఎ.రాజేష్‌బాబు, బి.ఓబుల్‌రెడ్డి, పి.మహమ్మద్ అలీఖాన్, ఎస్.యల్లారెడ్డి, ఎ.అర్జున్ రావు, అలీ నవాజ్‌ఖాన్, వి.నందకుమార్, పి.శివారెడ్డి, బి.శ్యాంసన్, కె.కృష్ణమూర్తి, ఎం.సత్తార్‌ఖాన్‌తోపాటు మరో 47 మందిని ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా నియమించారు.

నగర క్రిష్టియన్ మైనార్టీ విభాగ కమిటీ ..

నగర క్రిష్టియన్ మైనార్టీ విభాగ కమిటీ అధ్యక్షులుగా ఎస్. విజయ్ కిషోర్, ఉపాధ్యక్షులుగా పి.యాదురాజు, బి. జాన్ శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శులుగా బీఎస్ జాన్, ఏ.సురేష్, పి.జాన్సన్; ఎం. పాల్‌మోహన్, ఎం.శ్రీనివాసులు, కార్యదర్శులుగా ఎస్. వరప్రసాద్, ఎం. సత్యమయ్య, బి. అంద్రూస్, ఎం. ఇజ్రాయెల్, డి. జాన్సన్, ఎలీషా, వి.శ్యామ్ సుందర్‌తోపాటు మరో 15 మంది ఎగ్జిక్యూటివ్ సభ్యులను నియమించారు.

నగర సాంస్కృతిక విభాగ కమిటీ..

అధ్యక్షులుగా వై.సాయి హుసేన్, ఉపాధ్యక్షులుగా బి.శివనాగిరెడ్డి, ఎ.విశ్వనాథరెడ్డి, ప్రధాన కార్యదర్శులుగా ఐ.వీరభద్ర, వి.ప్రకాశం, డి.పోతురాజు, పి.బాల యోగేంద్ర, ఎం.చెన్నయ్య, కార్యదర్శులుగా సి.వెంకటరమణ, కె.విజయ్‌కాంత్, బి.సతీష్, కె.మల్లికార్జున, జి.ఆనందరాజ, ఎం.అఖిల్‌తోపాటు 15 మంది ఎగ్జిక్యూటివ్ సభ్యులను నియమించారు.

నగర డాక్టర్ల విభాగ కమిటీ ..

అధ్యక్షులుగా డాక్టర్ పి.సతీష్‌కుమార్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా ఇర్షాద్ అహ్మద్, ఎంవీ పవన్‌కుమార్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శులుగా అరుణ జ్యోతి, సుమన్, ఫసీర్ అహ్మద్, ఎస్.జబీర్, కె.వెంకట నారాయణ, కార్యదర్శులుగా ఎం.మురళీకృష్ణ, ఆర్.నాగసురేంద్ర, ఎస్.ఆనంద్, పవన్‌కుమార్, ఎస్.శివశంకర్, డి.సుబ్బరాయుడు, ఎ.అరుణకుమారితోపాటు 15 మంది ఎగ్జిక్యూటివ్ సభ్యులను నియమించారు.

నగర మహిళా విభాగ కమిటీ ..

అధ్యక్షురాలిగా బండి దీప్తి, ఉపాధ్యక్షులుగా జి.మల్లేశ్వరి, ఎం.వెంకట సుజాత, ప్రధాన కార్యదర్శులుగా ఆర్.శ్వేతారెడ్డి, ఎస్.నజీమ్ సుల్తాన, కె.రాజలక్ష్మి, పి.స్వర్ణలత, ఇ.మల్లేశ్వరి, కార్యదర్శులుగా డి.సుజాత, కె.లక్ష్మీదేవి, టి.రామాంజనమ్మ, ఎం.వెంకటలక్ష్మి, సి.కల్యాణి, ఎస్.గుడుమాచితోపాటు 15 మందిని ఎగ్జిక్యూటివ్ సభ్యులను నియమించారు.

నగరమైనార్టీ సెల్ కమిటీ..

అధ్యక్షులుగా షేక్ మహమ్మద్ షఫీ, ఉపాధ్యక్షులుగా ఎస్.అతావుల్లా, ఎస్.బాబా షర్ఫుద్దీన్, ప్రధాన కార్యదర్శులుగా ఆర్.అబ్దుల్ సుభాన్, ఎస్. ఫయాజ్ బాష, ఎస్.ఖాదర్ బాష, డి.గూడూరు అక్బర్ వలీ, షేక్ మహమ్మద్ సలీం, కార్యదర్శులుగా ఎ.ఇనాయతుల్లాఖాన్, ఎస్.కమాల్ బాష, ఎస్.మహమ్మద్ ఆరీఫ్, పి.నజీర్‌ఖాన్, ఎస్.ఫరూఖ్ అహ్మద్, ఎస్.ఫైరోజ్‌బాష, ఎస్.ఎజాజ్ అహ్మద్‌తోపాటు 15 మందిని ఎగ్జిక్యూటివ్ సభ్యులను నియమించారు.

నగర రైతు విభాగ కమిటీ..

అధ్యక్షులుగా ఆర్.అశోక్‌కుమార్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా పి.సూరారెడ్డి, డి.భాస్కర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శులుగా పి.వెంకట సుబ్బారెడ్డి, ఎ.విజయభాస్కర్‌రెడ్డి, కె.ఈశ్వర్‌రెడ్డి, ఎం.సాంబశివ, ఎం.అశోక్ రెడ్డి, కార్యదర్శులుగా డి.శివానందరెడ్డి, జి.రామచంద్రారెడ్డి, పి.సుబ్బారెడ్డి, పి.వెంకటప్ప, డి.సుదర్శన్ రెడ్డి, పి.పెంచలయ్య, టి.శివయ్యలతోపాటు ఆరుగురిని ఎగ్జిక్యూటివ్ సభ్యులను నియమించారు.

నగర ఎస్సీ విభాగ కమిటీ..

అధ్యక్షులుగా కంచుపాటి బాబు, ఉపాధ్యక్షులుగా వై.రవికుమార్, టి.లక్ష్మీదేవి, ప్రధాన కార్యదర్శులుగా ఎస్.నరసింహసాయి, ఎం.ప్రభుదాస్, టి.అజయ్, ఎం.రాజశేఖర్, వి.శ్రీదేవి, కార్యదర్శులుగా బి.చిన్న ఓబయ్య, పి.పెంచలయ్య, ఎ.కన్నా, డి.కల్యాణ్‌బాబు, వి.శ్రీనివాసులు, ఎస్.వెంకటేశ్వర్లతోపాటు మరో 15 మందిని ఎగ్జిక్యూటివ్ సభ్యులను నియమించారు.

నగర ఎస్టీ విభాగ కమిటీ..

అధ్యక్షులుగా ఎస్.నాగేంద్రప్రసాద్, ఉపాధ్యక్షులుగా జె.బాబు, జె.సురేష్, ప్రధాన కార్యదర్శులుగా వి.అశోక్‌కుమార్, డి.రమేష్, ఎం.గంగరాజు, పి.చందు, వి.ఈశ్వరయ్య, కార్యదర్శులుగా జె.నాగరాజు, డి.వెంకట రమణ, డి.శివశంకర్, ఎస్.కుమార్, జె.వెంకటేష్, ఎస్ఎస్ శ్రీకాంత్, ఓ.మణిసుబ్రమణ్యంతోపాటు మరో 9 మందిని ఎగ్జిక్యూటివ్ సభ్యులను నియమించారు.

నగర వలంటీర్ల విభాగ కమిటీ..

అధ్యక్షులుగా బండారు వంశీ, ఉపాధ్యక్షులుగా కె.సూర్య, జె.విక్రమ్ కుమార్, ప్రధాన కార్యదర్శులుగా సి.మధుబాబు, జి.రాజు, పి.అరుణ్‌కుమార్, ఎస్.మస్తాన్‌వలీ, వి.దినకర్, కార్యదర్శులుగా ఎస్.మౌలాలి, ఎస్.అమీన్, పి.అభిలాష్ కరున్, కె.నవీన్‌కుమార్, బి.సునీల్‌కుమార్, ఎస్. మునెయ్య, కె.మనోజ్ ప్రేమ్‌కుమార్‌తోపాటు మరో 15 మందిని ఎగ్జిక్యూటివ్ సభ్యులను నియమించారు.

నగర చేనేత విభాగ కమిటీ..

అధ్యక్షులుగా కె.సుధాకర్, ఉపాధ్యక్షులుగా పాకా సురేష్, ఎం.మల్లికార్జున, ప్రధాన కార్యదర్శులుగా వి.లక్ష్మయ్య, ఎం.సుబ్బరాయుడు, పి.నరసింహారావు, కె.వెంకట సుబ్బయ్య, పి.హేమంత్‌కుమార్, కార్యదర్శులుగా పి.శ్రీధర్, ఎం.మల్లికార్జున, యు.సుబ్రమణ్యం, రెడ్డివరకుమార్, ఆర్.అంజి, కె.సుబ్బరాయుడు, ఎస్.పరమేష్‌తోపాటు మరో 19 మంది ఎగ్జిక్యూటివ్ సభ్యులను నియమించారు.

నగర యువజన విభాగ కమిటీ..

అధ్యక్షులుగా జి.వెంకట గురు నాగేంద్ర, ఉపాధ్యక్షులుగా సి.పవన్‌కుమార్, వై.సాయిగణేష్, ప్రధాన కార్యదర్శులుగా ఎం.వెంకటేష్, పి.ప్రసాద్‌రెడ్డి, ఎం.చెన్నకేశవరెడ్డి, సి.సతీష్‌రెడ్డి, ఎం.సాదక్ అలీబేగ్, కార్యదర్శులుగా ఎం.జిలానీబేగ్, ఎం.సుధీర్, జి.సుమంత్‌రాజు, వై.విజయ్ గోపాల్, ఎస్. ఆంజనేయులు, జి.హరినాథ్, ఎస్.ఆసిఫ్‌బాషతోపాటు మరో 15 మంది ఎగ్జిక్యూటివ్ సభ్యులను నియమించారు.

వైఎస్సార్ టీయూసీ నగర కమిటీ..

అధ్యక్షులుగా నంద్యాల నాగరాజు, ఉపాధ్యక్షులుగా ఎ.చంద్ర, పి.షేర్‌ఖాన్, ప్రధాన కార్యదర్శులుగా పి.ఫయాజ్ ఖాన్, ఎస్.రంతుల్లా, ఎస్.షావలి, కె.శ్రీనివాసులు, పి.శివశంకర్, కార్యదర్శులుగా ఎస్.చాంద్‌బాష, కె.వెంకటరాజు, ఎన్.రామాంజనేయులు, కె.గంగరాజు, ఎం.రాజశేఖర్‌బాబు, ఎస్.ఆదినారాయణరెడ్డి, రెడ్డిబాషలతోపాటు మరో 15 మందిని ఎగ్జిక్యూటివ్ సభ్యులను నియమించారు.

నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

కడప అర్బన్: సమాజంలో జరుగుతున్న అఘాయిత్యాల నేపథ్యంలో మహిళలు, చిన్నారులు అప్రమత్తంగా ఉండాలని మహిళా పి.ఎస్ ఇన్‌స్పెక్టర్ కె.ఎల్లమరాజు సూచించారు. ఎస్పీ ఆదేశాల మేరకు వివిధ సమస్యలపై స్టేషన్ కు వచ్చిన వారికి మహిళా పోలీస్ స్టేషన్ లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పిల్లలకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి వివరించాలన్నారు. వారితో సన్నిహితంగా ఉంటూ వారి బాగోగులను అడిగి తెలుసుకోవాలన్నారు. 10 ఏళ్లలోపు బాలికలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. పోక్సో చట్టంపై అవగాహన కల్పించాలన్నారు. ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ సంబంధించిన సమాచారాన్ని డయల్ 112 కు అందించాలని సూచించారు. శక్తి యాప్ పనితీరును వివరించి డౌన్ లోడ్ చేయించారు.181, 1098, 1930 హెల్ప్ లైన్ నెంబర్లను వివరించారు.

నేడు ఉచిత వైద్యశిబిరం

కడప రూరల్ : కడప నగరంలోని మాతృశ్రీ ఐవీఎఫ్ క్లినిక్‌లో మంగళవారం ఉచిత సంతాన సాఫల్య వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రముఖ ల్యాపరోస్కోపిక్ సర్జన్, సంతాన సాఫల్య వైద్య నిపుణులు డాక్టర్ వై.ప్రమోద తెలిపారు. సోమవారం ఆస్పత్రిలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ప్రతి మంగళవారం మధ్యాహ్నం 12 గంటల నుంచి 2 గంటల ఉచిత వైద్య శిబిరం జరుగుతుందన్నారు. సంతానం లేక బాధపడుతున్న దంపతులకు డాక్టర్ కన్సల్టేషన్ పూర్తిగా ఉచితమన్నారు. శిబిరానికి వచ్చేవారు తమ వెంట పాత రిపోర్టులను తీసుకురావాలన్నారు. ఉచిత అపాయింట్‌మెంట్‌కు 9347607515 అనే నెంబర్ ను సంప్రదించాలని ఆమె కోరారు.

వ్యక్తి ఆత్మహత్య

కడప అర్బన్: కడప నగరం సాయి పేటకు చెందిన షేక్ షబ్బీర్ (33) అనే వ్యక్తి అప్పుల బాధ భరించలేక ఆత్మహత్యకు పాల్పడినట్లు కడప టూ టౌన్ పోలీసులు తెలిపారు. సోమవారం మృతుని అన్న షేక్ అన్సర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు.. షేక్ షబ్బీర్ చిన్న చిన్న పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. మద్యంకు బానిసగా మారి అప్పులు చేశాడు. అప్పుల బాధ భరించలేక మనస్థాపానికి గురై ఇంట్లో ఎవరు లేని సమయంలో ఫ్యాన్ ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మార్చురీకి తరలించినట్లు తెలిపారు.

యువతి అదృశ్యం

కడప అర్బన్: కడప నగరం రిమ్స్ రోడ్డు లోని విన్యాస్ అపార్ట్ మెంట్ లో నివాసముంటున్న ఉప్పలపాటి సాయి శృతి (23) అనే యువతి అదృశ్యమైనట్లు రిమ్స్ పోలీసులు తెలిపారు. ఉప్పల సాయి శృతి ఈనెల 15వ తేదీన ఇంటి వద్ద నుండి బయటకు వెళ్లిందని, ఆ తర్వాత ఇంటికి రాలేదని తెలిపారు. ఆమె సోదరుడు సాయి సురేంద్ర ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

శక్తి యాప్‌పై అవగాహన

పులివెందుల రూరల్ : శక్తి యాప్‌పై మహిళలు, ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని సీఐ చాంద్ బాషా అన్నారు. సోమవారం పులివెందుల పట్టణంలోని పలు ప్రాంతాలలో మహిళలకు, విద్యార్థులకు మహిళ యాప్ - మహిళ భద్రత గురించి అవగాహన కల్పించారు. మహిళలు మహిళ ఈ శక్తి యాప్ డౌన్‌లోడ్ చేసుకోవడం వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని తెలిపారు. ఏదైనా ప్రమాదంలో ఉన్నప్పుడు మహిళ యాప్ ద్వారా పోలీసులకు సమాచారం అందించిన వెంటనే స్పందించి సంబంధిత ప్రాంతానికి రావడం జరుగుతుందన్నారు. యాప్ గురించి ప్రతి మహిళా పోలీసు మహిళలకు, విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు.

ఎంపీని కలిసిన ముస్లిం మైనార్టీ నేతలు



ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డితో ముస్లిం మైనార్టీ ప్రజా సంఘాల నేతలు

కడప రూరల్: వక్ఫ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా పార్లమెంట్‌లో ఓటు వేసిన కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డికి ముస్లిం మైనార్టీ ప్రజా సంఘాల నేతలు అభినందనలు తెలిపారు. వైఎస్ అవినాష్ రెడ్డి సోమవారం కడపకు వచ్చిన సందర్భంగా ముస్లిం మైనార్టీ ప్రజా సంఘాల నేతలు ఆయనను మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా మైనార్టీ రైట్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు షేక్ దస్తగిరి, ఏపీ ముస్లిం ఫెడరేషన్ రాష్ట్ర సమన్వయకర్త హమీద్, ఏపీ ముస్లిం వెల్ఫేర్ ఫెరేషన్ అధ్యక్షులు ఇబ్రహీం మాట్లాడుతూ ఎంపీ అవినాష్‌రెడ్డి ముస్లిం మైనార్టీల న్యాయమైన హక్కుల పరిరక్షణకు కట్టుబడి పనిచేయడం అభినందనీయమని అన్నారు. వక్ఫ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా పార్లమెంట్‌లో ఓటు వేయడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో జాకీర్, మస్తాన్, అల్తాఫ్ పాల్గొన్నారు.

ఎస్టీ వర్గీకరణతోనే యానాదులకు న్యాయం



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న యానాది రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు

కడప సెవెన్‌రోడ్స్ : షెడ్యూల్ తెగల రిజర్వేషన్లను వర్గీకరించడం ద్వారానే యానాదులకు సామాజిక న్యాయం జరుగుతుందని యానాది రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కేసీ పెంచలయ్య యానాది అన్నారు. ఎస్సీ వర్గీకరణ చేసిన రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఎస్టీ వర్గీకరణ విషయంలో అనుసరిస్తున్న వైఖరిని నిరసిస్తూ సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. వైఆర్‌పీఎస్ జిల్లా అధ్యక్షులు నీలం సురేంద్ర యానాది అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు పెంచలయ్య మాట్లాడారు. రాష్ట్రంలో గిరిజన జనాభాలో 30 శాతం యానాదులే ఉన్నారని తెలిపారు. సుమారు 10 లక్షలకు పైగానే యానాదులు ఉన్నారని పేర్కొన్నారు. గిరిజన జనాభాలో తాము అధికంగా ఉన్నప్పటికీ అభివృద్ధి విషయంలో అట్టడుగున ఉన్నామని తెలిపారు. మైదాన ప్రాంతాల్లో నివసించే ఎరుకల, సుగాలి కులాల వారు తమకు రావాల్సిన ఫలితాలను తన్నుకపోతున్నారని చెప్పారు. ఉద్యోగాలు, పదోన్నతులు, విద్యా సంస్థల్లో సీట్లు, గ్రూప్స్, సివిల్స్ తదితర వాటిల్లో ఇతర తెగలతో పోటీపడలేక పోతున్నామని తెలిపారు. ఈ వ్యత్యాసాన్ని సరిదిద్దాలంటే ఎస్టీ వర్గీకరణ తప్పనిసరి అన్నారు. రాజ్యాంగ ఫలాలు అన్ని వర్గాలకు అందాల్సిన అవసరం ఉందన్నారు. ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్ల వర్గీకరణను ఆయా రాష్ట్రాలు చేసుకోవచ్చంటూ గత ఆగస్టులో సుప్రీం కోర్టు స్పష్టం చేసిందని పేర్కొన్నారు. అయినా రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఈ విషయాన్ని నిర్లక్ష్యం చేయడం శోచనీయమన్నారు. తమ డిమాండ్లను ఎలుగెత్తి చాటేందుకు త్వరలో విజయవాడలో యానాది గర్జన నిర్వహిస్తున్నామని వెల్లడించారు. అనంతరం జాయింట్ కలెక్టర్ అదితిసింగ్‌కు వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో వైఆర్‌పీఎస్ రాష్ట్ర నాయకులు బాపట్ల బ్రహ్మయ్య, అంకమ్మరావు, చెంచయ్య, మాల్యాద్రి, మల్లికార్జునరావు, దుర్గాప్రసాద్, శ్రీనివాసులు, సింబేటి ఉషా నీలం తదితరులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి సమష్టి కృషి



మాజీ డిప్యూటీ సీఎం అంజద్‌బాషాను సత్కరిస్తున్న కడప నగర మైనార్టీ విభాగ కమిటీ సభ్యులు

కడప కార్పొరేషన్: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మాజీ డిప్యూటీ సీఎం అంజద్‌బాషా సూచించారు. సోమవారం కడప నగర మైనార్టీ విభాగ కమిటీ సభ్యులు ఆయన్ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవులు వచ్చిన ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో కడప నగర మైనార్టీ విభాగ కమిటీ అధ్యక్షులు ఎస్ఎండీ షఫీ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టరా..?



సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ నగర కార్యదర్శి వెంకట శివ

కడప వైఎస్ఆర్ సర్కిల్: కుర్చీల కుమ్ములాటలో కడప నగర పాలక పాలన పడకేసిందని, నగరంలో స్థానిక సమస్యలు ఎక్కడికక్కడ పేరుకుపోతున్న నేపథ్యంలో ఈనెల 20వ తేదీన కార్పొరేషన్ కార్యాలయం వద్ద ఆందోళన చేపడుతున్నట్లు సీపీఐ నగర కార్యదర్శి యస్. వెంకట శివ పేర్కొన్నారు. సోమవారం నగరంలోని 4వ డివిజన్‌లోని రామకృష్ణ నగర్, శాంతినగర్ శాఖల సీపీఐ మహాసభ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పన్నుల వసూళ్ల మీద ఉన్న శ్రద్ధ స్థానిక సమస్యల పరిష్కారంలో నగర పాలక యంత్రాంగం చిత్తశుద్ధి ప్రదర్శించడం లేదన్నారు. పేదలు, మధ్యతరగతి వర్గ ప్రజలు నివసిస్తున్న కాలనీలలో రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు తదితర మౌలిక సౌకర్యాలకు నోచుకోలేక దుర్భర జీవనం కొనసాగిస్తున్నారన్నారు. కుర్చీల కుమ్ములాటలో నగరపాలక యంత్రాంగం పాలన గాడి తప్పిందని, పాలకులకు ప్రజా సమస్యలపై దృష్టి లేకపోవడం దారుణమన్నారు. తక్షణమే జనరల్ బాడీ సమావేశం నిర్వహించి నగరంలో ప్రజలు ఎదుర్కొంటున్న రోజు వారి సమస్యలపై, నగరాభివృద్ధి అంశాలపై చర్చించి కడప నగర సమగ్ర అభివృద్ధికి దోహదపడాలన్నారు. మహాసభలో సీపీఐ ఈస్ట్ జోన్ కార్యదర్శి బుక్కే శంకర్ నాయక్, బ్రహ్మం, నగర కార్యవర్గ సభ్యురాలు వడ్ల భాగ్యలక్ష్మి, ఆచారమ్మ, చైతన్య, నరసమ్మ, నాగరాజు, మధు, వెంకటమ్మ, ప్రమీలమ్మ తదితరులు పాల్గొన్నారు.

నీట్ విజేతలకు అభినందన



నీట్‌లో ర్యాంకులు సాధించిన విద్యార్థులు వారి తల్లిదండ్రులతో సంకల్ప్ అధినేత వంశీ, డైరెక్టర్

కడప ఎడ్యుకేషన్: కడప నగరం హౌసింగ్ బోర్డు కాలనీలోని 'సంకల్ప్' ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూట్ నుంచి నీట్ -2025 లో జాతీయస్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను సంకల్ప్ ఇనిస్టిట్యూట్ అధినేత సి. వంశీ, డైరెక్టర్ రేణుక అభినందించారు. సోమవారం కడప నగరంలోని సంకల్ప్ కుటీర్‌లో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో నీట్ జాతీయస్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొని తమ ఉన్నతకి సహకరించిన సంకల్ప్ అధినేత, డైరెక్టర్‌లతో పాటు అధ్యాపకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నీట్ జాతీయ స్థాయిలో ర్యాంకులు సాధించిన విద్యార్థులు ఎం. హన్సికా రెడ్డి (ర్యాంకు 343), డి. అక్షయ్ కీర్తన్ (ర్యాంకు 379), వై. కృష్ణ ప్రణీత్ (ర్యాంకు 900) జేఈఈ అడ్వాన్స్‌లో ర్యాంకర్ భవ్య రెడ్డి మాట్లాడుతూ ఉత్తమ ర్యాంకులు సాధించడం వెనక 'సంకల్ప్' కృషి ఎంతో ఉందన్నారు. కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు డాక్టర్ రెడ్డి ప్రసాద్, డాక్టర్ మల్లిక, సురేంద్రనాథ్, ఝాన్సీ లక్ష్మి, అనురాధ, జయరామక్రిష్ణారెడ్డి, చంద్రఓబుల్ రెడ్డి పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థినికి అభినందన



పూర్ణిమను సత్కరిస్తున్న హైదరాబాదు పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపల్ అమిత్‌సింగ్, ఉపాధ్యాయులు

కడప వైఎస్ఆర్ సర్కిల్: హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ పూర్వ విద్యార్థిని నిమ్మకాయల పూర్ణిమ యునైటెడ్ కింగ్డమ్ లోని ప్రఖ్యాత ఎడిన్ బర్గ్ యూనివర్సిటీలో సీటు సాధించడం అభినందనీయమని ప్రిన్సిపల్ అమిత్ సింగ్ , వైస్ ప్రిన్సిపల్ శ్రీ శ్రీనివాస మూర్తి అన్నారు. సోమవారం నగర శివార్లలోని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో ఈ ఆనందాన్ని పురస్కరించుకొని ఆమెను పాఠశాలకు ఆహ్వానించి సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఆమె ముచ్చటించారు. వారు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పారు. ఈ కార్యక్రమంలో రిజిస్టార్ రహమతుల్లా ,విద్యార్థులు, ఉపాధ్యాయులు , పూర్ణిమ తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రమాద ప్రయాణం



ఏపీఎస్ఆర్‌టీసీ గ్రామీణ ప్రాంతాలకు బస్సులు సక్రమంగా తిప్పకపోవడం వల్ల గ్రామీణులు, విద్యార్థులు ఆటోల్లో ప్రమాదకర రీతిలో ప్రయాణిస్తున్నారు. వేంపల్లి-నందిమండలం మార్గంలో విద్యార్థులు ఇలా పైన కింద కిక్కిరిసి పోయిన ఆటోలో ప్రయాణిస్తున్నారు. విద్యార్థులూ ఆలోచించండి.. ఈ ప్రమాద ప్రయాణానికి స్వస్తి పలకండి.

– ఫొటో: సాక్షి ఫొటోగ్రాఫర్, కడప

వాహనాల తనిఖీ



రోడ్డు నిబంధనలపై అవగాహన కల్పిస్తున్న పోలీసులు

కడప అర్బన్: విజిబుల్ పోలీసింగ్ ను మరింత బలోపేతం చేయాలని జిల్లా పోలీసులకు జిల్లా ఎస్పీ ఈ.జి అశోక్ కుమార్ ఆదేశించారు. సోమవారం జిల్లాలో విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా పోలీసు అధికారులు వాహనాల తనిఖీలు నిర్వహించారు. అనుమానితులను విచారించారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలకు అవగాహన కల్పించారు. వాహనాల తనిఖీలు చేపట్టి రోడ్డు భద్రత పై అవగాహన కల్పించారు. ద్విచక్రవాహనం నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచిస్తున్నారు. కార్ల డ్రైవర్లు సీటు బెల్టు వేసుకోవాలన్నారు. సెల్ ఫోన్ డ్రైవింగ్, డ్రంకన్ డ్రైవింగులకు దూరంగా ఉండాలన్నారు. పరిమితికి మించి ప్రయాణీకులను ఆటోలలో తరలిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. రహదారి భద్రత నియమాల ఉల్లంఘనలపై పోలీసులు చర్యలు చేపట్టారు.